క్లుప్తంగా

సాగు చేసిన పంటలనే నమోదు చేయాలి

బేస్తవారిపేట: రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని వ్యవసాయాధికారి జక్కం మెర్సీ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో వీఆర్వోలు, ఆర్‌బీకే సిబ్బందితో ఈ–క్రాప్ బుకింగ్‌పై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో రైతులు సాగు చేసిన పంటలనే నమోదు చేయాలని సూచించారు. ఈ–క్రాప్ బుకింగ్ చేయించడంతో పంట నష్టపరిహారం, ధాన్యం కొనుగోలు, వైఎస్సార్ ఉచిత పంట బీమా వర్తిస్తుందని వివరించారు. తహసీల్దార్ వరకుమార్, మాట్లాడుతూ సీసీఆర్‌సీ కార్డులు కావాల్సిన రైతులు వీఆర్వోలను సంప్రదించాలన్నారు. ఏఈఓ ఎన్.ఆదిగణేష్, విలేజ్ సర్వేయర్‌లు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

కొమరోలు: ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి మద్దిరెడ్డి తెలిపారు. మండలంలోని గోవిందపల్లెలో సోమవారం పొలంబడి కార్యక్రమంలో భాగంగా ద్రవ జీవామృతం తయారు చేసే విధానం గురించి రైతులకు వివరించారు. ద్రవజీవామృతం తయారీకి 10 కిలోల ఆవుపేడ, 10 లీటర్ల ఆవుమూత్రం, 2 కిలోల పప్పు దినుసుల పిండి, 2 కిలోల బెల్లం, గుప్పెడు పుట్టమన్ను తీసుకుని ద్రవ జీవామృతం తయారు చేయవచ్చన్నారు. ఎంపీఈవోలు వెలుగొండయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రుణాల వసూళ్లపై దృష్టి సారించాలి

తాళ్లూరు(ముండ్లమూరు): రుణాల వసూళ్లలో వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని స్త్రీనిధి మేనేజర్ పవన్‌కళ్యాణ్ అన్నారు. మండలంలోని సోమవరప్పాడు, వెలుగువారిపాలెం గ్రామాల్లో సోమవారం రికవరీ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో సుమారు ఐదు లక్షల వరకు బకాయిలు ఉన్నాయన్నారు. వాటిని సక్రమంగా వసూలు చేసేందుకు సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం తూర్పు గంగవరంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావును కలిసి స్త్రీ నిధి ట్రాన్స్‌ఫర్ చేసేందుకు ఆటో డెబిట్ ఫారం అందజేశారు. కార్యక్రమాల్లో ఏపీఎం దేవరాజ్, సిబ్బంది విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

పొదిలి: అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని సీజ్ చేసి, ఒకరిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై రాజేంద్ర ప్రసాద్ సోమవారం తెలిపారు. పట్టణంలో దాసు రాములు అనే వ్యక్తి స్కూటీలో 48 మద్యం సీసాలు తరలిస్తుండగా దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్సై చెప్పారు. దాడిలో వెంకటరావు, కోటేశ్వరరావు, పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీరు

తాళ్లూరు(ముండ్లమూరు): మండలంలోని నాగంబొట్లపాలెంలో ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించేందుకు సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా జలజీవన మిషన్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుధీర్ మాట్లాడుతూ ప్రజలకు సురక్ష తాగునీరు అందించేందుకు గ్రామంలో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. జలజీవన్ మిషన్ జిల్లా కో ఆర్డినేటర్ మోహనరావు, రవి, సర్పంచ్ చిమట సుబ్బారావు, సొసైటీ అధ్యక్షుడు శనివారపు శ్రీనివాసరెడ్డి, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు అనిల్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు, ఏపీఎం దేవరాజ్ పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి చేరుకోవాలి

ముండ్లమూరు: కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కె.పూర్ణచంద్రరావు అన్నారు. ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు సోమవారం పాఠశాలలో సన్మానం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పించడం ద్వారా కష్టపడి చదివే ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. పసుపుగల్లు గ్రామానికి చెందిన శివపార్వతి, వెంకట కృష్ణారెడ్డి అందుకు నిదర్శనమన్నారు.

ఏడు పాముల పట్టివేత

మార్కాపురం: మార్కాపురం మండలంలోని నికరంపల్లిలో జనావాసాల మధ్య తిరుగుతున్న పెన పాములను సోమవారం సాయంత్రం పట్టుకున్నట్లు స్నేక్ క్యాచర్ నిరంజన్ తెలిపారు. కంభం మండలం నల్లకాల్వలో ఒకే చోట ఐదు పాములు పట్టుకున్నట్లు చెప్పారు. వీటిని సురక్షితంగా అటవీ ప్రాంతంలో వదిలిపెట్టినట్లు తెలిపారు. పాములు కనపడితే చంపవద్దని తమకు సమాచారం అందించాలని నిరంజన్ కోరారు.


కంభం: తురిమెళ్లలో ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే అన్నా


పెద్దదోర్నాల: సర్టిఫికెట్లు అందజేస్తున్న సబ్ కలెక్టర్ సేతు మాధవన్


దర్శి: లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న నాయకులు

జగనన్న సురక్షతో అర్హులకు లబ్ధి

● ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

కంభం: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. మండలంలోని తురుమెళ్ల గ్రామ సచివాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తోందన్నారు. అందులో భాగంగా 11 రకాల సర్టిఫికెట్లు అర్హులకు అందజేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలా మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసే పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో లేదని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇప్పటికే 99 శాతం వరకు అమలు పరిచారన్నారు. తహసీల్దార్ శైలేంద్రనాథ్, సర్పంచ్ సుభద్ర, జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, ఎంపీటీసీ సభ్యురాలు ఖాసింబీ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యేలం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఆర్ఐ శ్రీను, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. మండలంలోని ఎల్‌కోట గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్‌వలి, ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, సర్పంచ్ బాషా, ఎంపీటీసీ రవీంద్ర పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతున్నాయని తహసీల్దార్ డి.సీతారామయ్య అన్నారు. మండలంలోని ఉయ్యాలవాడలో నిర్వహించిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఎంపీడీఓ హేమలత ఆధ్వర్యంలో తిమ్మాపురంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. నగర పంచాయతీ పరిధిలో కొంగలవీడు రోడ్డు 4వ సచివాలయం, నల్లబండబజారు 9వ సచివాలయంలో నగర పంచాయతీ చైర్మన పాముల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. నగర పంచాయతీ కమిషనర్ వై.రామకృష్ణయ్య, ఎంపీపీ కడప లక్ష్మి, మండల ప్రత్యేకాధికారి విష్ణువర్ధన్, ఈఓఆర్డీ చెన్నారావు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినట్లు తహసీల్దార్ డీవీబీ వరకుమార్, ఎంపీడీఓ ఎస్.చెన్నకేశవరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నేకునాంబాద్, పిటికాయగుళ్లలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. సీఎం పేద ప్రజలకు ఇంటి వద్దకే సేవలు అందిస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ బీపీ రాజయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ టీవీఎస్‌పీ శర్మ, సర్పంచ్‌లు నర్రా రమణారెడ్డి, అర్లగడ్డ దానమ్మ, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా, ఎంపీటీసీలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: మండల పరిధిలోని ఐనముక్కల, కటకానిపల్లె సచివాలయాల్లో సోమవారం జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. ఐనముక్కల సచివాలయంలో ఎంపీడీఓ విజయ, కటకానిపల్లె సచివాలయంలో తహసీల్దార్ వేణుగోపాలరావులు పాల్గొని ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు అందజేశారు. మండల పరిధిలోని ఐనముక్కలలో జరిగిన జగగనన్న సురక్ష కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సేతు మాధవన్ పాల్గొన్నారు.

పుల్లలచెరువు: జగనన్న సురక్షతో సమస్యలకు చెక్ పెట్టవచ్చని ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని యండ్రపల్లి, గంగవరం గ్రామాల్లో ఈవోఆర్డీ బాలునాయక్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మీనరసమ్మ, తహసీల్దార్ దాసు, ఎంపీడీవో మరియదాసు, ఈవోఆర్డీ బాలునాయక్, వీఆర్వో బాషా, మండల ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు యండ్రపల్లి స్వామి, ఎంఎల్‌ఓ వాసు, సచివాలయ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెద్దారవీడు: మండలంలోని కలనూతల గ్రామ సచివాలయంలో సర్పంచ్ కొర్ర భూలక్ష్మి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని కొనియాడారు. దరఖాస్తులు పెట్టుకొని అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ ఎం. నాసరురెడ్డి, ఎంపీటీసీ దుదెకుల పకీరయ్య, గ్రామ సచివాలయ కన్వీనర్ రేలా రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కీరానాయక్, వలంటీర్లు, సచివలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఉచిత సేవలు

ముండ్లమూరు: గ్రామాల్లో పేదలకు జగనన్న సురక్ష ద్వారా ఉచిత సేవలు అందిస్తామని ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మారెడ్డి తెలిపారు. మండలంలోని ఉమామహేశ్వరపురం, శింగనపాలెం గ్రామాల్లో సోమవారం జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన 11 రకాల సేవలను సకాలంలో ఉచితంగా అందజేస్తామన్నారు. సంక్షేమ పథకాలను అర్హులకు అందించడమే జగనన్న సురక్ష లక్ష్యమన్నారు. ఎంపీడీఓ కుసుమకుమారి, తహసీల్దార్ నయీంఅహ్మద్, ఈఓఆర్డీ రాజశేఖరరెడ్డి, వైస్ ఎంపీపీ పద్మావతి జానకిరామయ్య, సర్పంచ్‌లు వేముల పద్మావతి శ్రీనివాసరావు, గీతాంజలి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

దర్శి: పేదలకు జగనన్న సురక్ష వరమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెన్ననపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి అన్నారు. మండలంలోని చందలూరు, బొట్లపాలెం గ్రామాల్లో జగనన్న సురక్ష నిర్వహించారు. గ్రామాల్లోకి అధికారులు వచ్చి ఉచితంగా పత్రాలను అందించి వెళుతుంటే ప్రతి గ్రామంలో హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమాలలో సచివాలయాల జేసీఎస్ మండల కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఈఓఆర్డీ శోభన్‌బాబు, డీటీ రవిశంకర్ తదితరలు పాల్గొన్నారు.

పేదలకు జగనన్న సురక్షతో మేలు

దర్శి: పేదలకు జగనన్న సురక్ష వరమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెన్ననపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి అన్నారు. మండలంలోని చందలూరు, బొట్లపాలెం గ్రామాల్లో జగనన్న సురక్ష నిర్వహించారు. గ్రామాల్లోకి అధికారులు వచ్చి ఉచితంగా పత్రాలను అందించి వెళుతుంటే ప్రతి గ్రామంలో హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమాలలో సచివాలయాల జేసీఎస్ మండల కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఈఓఆర్డీ శోభన్‌బాబు, డీటీ రవిశంకర్ తదితరలు పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే ఉచితంగా ప్రభుత్వ సేవలు

పొదిలి రూరల్: దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే ప్రభుత్వ సేవలు ఉచితంగా అందిస్తున్నారని తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పొదిలి మండలం మల్లవరం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పి.శ్రీకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ రెడ్డెబోయిన సుబ్బయ్య, రెడ్డెబోయిన వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, వలంటీర్లు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మార్కాపురం టౌన్: పట్టణంలోని 26వ వార్డు పరిధిలోని 15వ సచివాలయం, 27, 28, 29 వార్డుల పరిధిలోని 16వ సచివాలయంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా సభల్లో మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు పాల్గొని అర్జీదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఇన్‌చార్జి కమిషనర్ సుభానీ, కౌన్సిలర్లు నగేష్, జేసీఎస్ కన్వీనర్ పత్తి రవిచంద్ర, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ శేషయ్య, నాయకులు కరీంబాషా, మౌలాలి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


మల్లవరంలో సర్టిఫికెట్ అందజేస్తున్న అధికారులు


పెద్దారవీడు: ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న పాలిరెడ్డి కృష్ణారెడ్డి


గిద్దలూరు: లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న తహసీల్దార్


ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ


మార్కాపురంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ ఇస్మాయిల్


వైస్ చైర్మన్–2 అంజమ్మ..


బేస్తవారిపేట: సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

సంక్షిప్తంగా

నకిలీ పాస్‌పుస్తకాలతో మోసం

● డీకే పట్టాను రిజిస్టర్ భూమిగా నమ్మించి రూ.10 లక్షలు వసూలు
● దర్శి పోలీస్‌స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు

దర్శి: నకిలీ పట్టాదారు పాస్‌పుస్తకాలు సృష్టించి, రిజిస్టర్ చేస్తానని నమ్మించి రూ.10 లక్షలు వసూలు చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్శికి చెందిన చాగల మర్రి సిద్ధయ్యపై ఎస్సై రామకృష్ణ సోమవారం కేసు నమోదు చేశారు.ఎస్సై తెలిపిన వివరాల మేరకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామానికి చెందిన మున్నంగి వీర శ్రీధర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. దర్శిలోని కురిచేడు రోడ్డులో సాగర్ కాలువ పక్కన ఉన్న భూమి తనదేనని నమ్మబలికాడని, అనుమానం వచ్చి విచారించగా ఆ పాసు పుస్తకం నకిలీ దని రెవెన్యూ కార్యాలయంలో చెప్పారు. అతని పేరున ఆన్‌లైన్‌లో సర్వే నంబర్ 92/6లో 1.98 సెంట్లు మాత్రమే ఉందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బాలికల వసతిగృహాన్ని ఏర్పాటు చేయాలి

మార్కాపురం టౌన్: మార్కాపురం డివిజన్ కేంద్రంలో బాలికలకు వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని బీసీ బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పీఎల్పీ యాదవ్ కోరారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఏఓ బాలాజీకి వినతి పత్రం అందజేశారు. బాలికల ఉన్నత పాఠశాలలో సుమారు 1200 మంది ఉండగా చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే వారికి వసతి గృహం లేకపోవడంతో తమ పిల్లలను బడిలో చేర్చడం లేదన్నారు. ప్రధాన కార్యదర్శి రంగస్వామిగౌడ్, పురుషోత్తం, గంగయ్య, రమణగౌడ్ పాల్గొన్నారు.

విద్యాశాఖలో ఖాళీలు భర్తీ చేయాలి

పొదిలి: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘ నాయకులు కోరారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ఎంఈఓ–1 ఖాళీలను స్కూల్ అసిస్టెంట్లతో, డీవైఈఓ పోస్టులను ప్రభుత్వ యాజమాన్యంలోని హెచ్ఎంలు, ఎంఈఓలతో భర్తీ చేయాలని కోరారు. డైట్, ఎస్‌సీఈఆర్‌టీలో ఖాళీగా ఉండే లెక్చరర్, ప్రొఫెసర్ పోస్టులను ఎంఈఓ–1, హెచ్ఎంలు, ఎస్ఏలకు ఇవ్వాలని తీర్మానాలు చేశారు. అనంతరం కార్యవర్గ సమావేశాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడిగా రమేష్

ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా సీహెచ్.రమేష్‌బాబు(సంతమాగులూరు) ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా డి.చంద్రశేఖర్(ఒంగోలు), గౌరవాధ్యక్షులుగా బి.వెంకటేశ్వరరెడ్డి(బివి.రెడ్డి, పొదిలి), కోశాధికారిగా బి.బాదరయ్య(వై.పాలెం), అసోసియేట్ అధ్యక్షుడిగా జి.సంజీవి(కనిగిరి), మహిళా కార్యదర్శిగా ఎస్‌డీ మస్తాన్‌బీ, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పి.మాల్యాద్రిరెడ్డిని ఎన్నుకున్నారు.

బియ్యం, కంది పప్పు కౌంటర్లు ప్రారంభం

పొదిలి: పట్టణంలోని చిన్న బస్టాండ్ సమీపంలోని దాల్ మిల్లు, ప్రధాన రహదారిలో సోమవారం కంది పప్పు, సూపర్‌ఫైన్ బియ్యం కౌంటర్లు ప్రారంభించారు. నాణ్యమైన మొదటి రకం కందిపప్పు కేజీ రూ.136, బియ్యం కేజీ రూ.47కు ఇస్తామని నిర్వాహకులు తెలిపారు. డీఎస్ఓ ఉదయభాస్కర్, తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి, డీటీలు డేవిడ్‌రాజు, రామనారాయణరెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా దర్బార్

మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకే ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఉదయం 8 గంటల నుంచి 9.30 గంటల వరకు మార్కాపురం పట్టణ, రూరల్, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రధానంగా అర్జీదారులు తమ పొలాలను రెవెన్యూ అధికారులు ఆన్‌లైన్ చేయడం లేదని ఫిర్యాదు చేయగా ఆయన వెంటనే సంబంధిత తహసీల్దార్లతో మాట్లాడారు. అర్జీలను వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

ఆన్‌లైన్ మోసాల యాప్‌లను నిషేధించాలి

దర్శి: ఆన్‌లైన్ మోసాలకు కారణమవుతున్న యాప్‌లను వెంటనే నిషేధించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్ కరుణానిధి కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరుణానిధి మాట్లాడుతూ మోసపూరితమైన యాప్‌లను అడ్డుకుని యువతను కాపాడాలని కోరారు. ఇంటర్‌నెట్ ఆన్‌లైన్ సహకారం తప్పక తీసుకోవాల్సిన పరిస్థితులలో ఆన్‌లైన్ గేమ్స్ పేరుతో, ఆన్‌లైన్ లోన్‌లు ఇస్తామని చెపుతూ లోన్‌లు ఇచ్చి తప్పు దోవ పట్టిస్తున్నారని చెప్పారు. తద్వారా చెడు వ్యసనాలకు బానిసలై అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు వస్తున్నాయని చెప్పారు. నాయకులు సన్నెబోయిన రామాంజీ, వెంకటేష్, బ్రహ్మేంద్ర, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జగన్ పాలనకు జనం జేజేలు..!


ఎమ్మెల్యే కేపీని గజమాలతో సత్కరిస్తున్న నాయకులు


మల్లవరంలో లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న నాగార్జునరెడ్డి, పక్కన ఉడుముల

● మల్లవరంలో గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

పొదిలి రూరల్: కుల, మత, పార్టీలకు అతీతంగా దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు జనం జేజేలు పలుకుతున్నారని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. పొదిలి మండలం మల్లవరంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముందుగా పొదిలి వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి మల్లవరం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గడప గడపకు వచ్చిన అధికారులు, నాయకులకు మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ రెడ్డెబోయిన సుబ్బయ్య, రెడ్డెబోయిన వెంకటేశ్వర్లు, రెడ్డెబోయిన శ్రీనివాసులు, యర్రమూడి వెంకటేశ్వర్లు మేళతాళాలు, పూలతో ఘనస్వాగతం పలికారు. గజమాల వేసి శాలువతో సత్కరించారు. మహిళలు నుదుటిపై తిలకం దిద్ది హారతులు పట్టారు. తరువాత ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని తెలుపుతూ బుక్‌లెట్ అందజేశారు. జగనన్న వచ్చినప్పటి నుంచి తమ కుటుంబాలకు ఇల్లు మంజూరైందని, పింఛన్, కాపునేస్తం, అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, ఆసరా, సున్నావడ్డీ, తదితర పథకాలతో తమ జీవితాల్లో వెలుగు నింపారంటూ మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగడంతో పాటు భవిష్యత్తులో మరింత మంచి జరగాలంటే 2024 ఎన్నికల్లోనూ సీఎంగా వైఎస్ జగనను ఆశీర్వదించి రుణం తీర్చుకుందామని పిలుపునిచ్చారు. మల్లవరంలో దాదాపు 200 గృహాలను సందర్శించారు. కార్యక్రమంలో అధికారులు ఎంపీడీఓ పీ శ్రీకృష్ణ, ఈఓఆర్డీ రాజశేఖర్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు గొలమారి చెన్నారెడ్డి, పేరం సుభాష్ చంద్రబోస్‌రెడ్డి, మాజీ కన్వీనరు జీ శ్రీనివాసులు, మాజీ ఏఎంసీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, నగర పంచాయతీ బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులిగొర్ల శ్రీనివాసులు, మల్లాపురం నరసింహులు, జూపల్లి ఏడుకొండలు, మందలపు శ్రీనివాసరెడ్డి, జాకీర్, చెంచిరెడ్డి, వార్డు అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, సర్పంచ్‌లు, అనుబంధ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

● గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు
● తురిమెళ్లలో గడపగడపకు మన ప్రభుత్వం


బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే అన్నా

కంభం: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తురిమెళ్లలో ఎమ్మెల్యే పర్యటించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. రామాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను, ప్రజాప్రతినిధులను సన్మానించారు. అనంతరం గడప గడపకు వెళ్లిన ఎమ్మెల్యే స్థానిక ప్రజలతో మాట్లాడి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ప్రజలు చెప్పే సమస్యలను గ్రీవెన్స్‌లో నమోదు చేసుకొని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సర్పంచ్ సుభద్ర, జెడ్పీటీసీ కొత్తపల్లి జ్యోతి, తహసీల్దార్ శైలేంద్రనాథ్, ఎంపీటీసీ ఖాసింబి, మండల కన్వీనర్ చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్మున్నా, నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, సర్పంచ్‌లు పల్నాటి బోడయ్య, మహబూబ్ పీరా, రసూల్, నాయకులు కొత్తపల్లి శ్రీను, యేలం శివ, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

యర్రగొండపాలేన్ని సుందరంగా తీర్చిదిద్దాలి

● మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్


ఎన్‌హెచ్ అధికారులకు సూచనలిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

యర్రగొండపాలెం: నియోజకవర్గ కేంద్రం యర్రగొండపాలెం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, అందుకు తమ వంతు సహకారం ఉంటుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని మార్కాపురం–మాచర్ల రోడ్డును నేషనల్ హైవే అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరికి ఇబ్బంది కలగకుండా ఆక్రమణలు తొలగించి రోడ్డు క్లియర్ చేస్తే అందరికి సదుపాయాలు బాగుంటాయన్నారు. హైవేపై ఉన్న అంబేడ్కర్ సెంటర్‌లో సర్కిల్ ఏర్పాటు చేసి డివైడర్లపై ఉన్న నాయకుల విగ్రహాలు ఒక చోట ఉండేలా చూడాలని, కొలుకుల సెంటర్, పుల్లలచెరువు సెంటర్లను అభివృద్ధి పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజి, ఫుట్‌పాత్ సదుపాయం ఏర్పాటు చేయాలని, రెవెన్యూ అధికారులు ఆర్‌అండ్‌బీ హద్దులు గుర్తించి నేషనల్ హైవే అథారిటీ అధికారులకు మ్యాప్ అప్పజెప్పాలని ఆదేశించారు. డివైడర్లపై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తే రాకపోకలకు ఇబ్బంది ఉండదన్నారు. పట్టణాభివృద్ధికి ప్రజలు సహకరించాలని మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కోరారు. ఎన్‌హెచ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.పార్వతీశం, సైట్ ఇంజినీర్ హిమాన్షు సింగ్, రోడ్లు, భవనాల శాఖ ఎస్ఈ దేవానందం, ఈఈ రామాంజి, తహసీల్దార్ కె.రవీంద్రరెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, ఈవోపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి, సర్పంచ్‌లు ఆర్.అరుణాబాయి, డి.సుబ్బారెడ్డి, నాయకులు ఎన్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, ఏకుల ముసలారెడ్డి, రాములు నాయక్ పాల్గొన్నారు.

తపాలా జీవిత బీమాపై అవగాహన కల్పించాలి

పొదిలి: తపాలా జీవిత బీమా ప్రాధాన్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని మార్కాపురం పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం పొదిలిలో గ్రామీణ తపాలా ఉద్యోగులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.

ప్రజల భాగస్వామ్యంతో 19వ తేదీన నిర్వహించనున్న గ్రామీణ తపాల జీవిత బీమా మహా లాగిన్ డేను విజయవంతం చేయాలని కోరారు. ప్రజలంతా ఐపీపీబీ ఖాతాలు కలిగి ఉండేలా ఉద్యోగులు చూడాలని కోరారు. కార్యక్రమంలో పొదిలి ఇన్‌చార్జ్ ఐపీ శరత్‌కుమార్, హెడ్ పోస్టుమాస్టర్ నాగేశ్వరరావు, మార్కాపురం ఐపీపీబీ బ్రాంచ్ మేనేజర్ ప్రదీప్, పొదిలి సబ్ డివిజన్ గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.